# కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మూడు గంటల కరెంటే..

- నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ప్రచారం
- అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్న అభ్యర్థులు
- సభలు, సమావేశాలు, ర్యాలీలు, రోడ్‌షోలతో బిజీ
- పట్టణాలు, పల్లెల్లో పెరుగుతున్న ఆదరణ
- ఎన్నికల సమరంలో గులాబీ పార్టీ దూకుడు

మిడ్జిల్, నవంబర్ 25 : మండల కేంద్రం తో పాటు బోయిన్‌పల్లి, వేముల, మసిగుండ్లపల్లి, కొత్త పల్లి, రాణిపేట, చిల్వేర్, వాడ్యాల్ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల మ్యానిఫెస్టోతో ఓటర్లకు వివరిస్తూ పెద్ద సంఖ్యలో కారు గుర్తుకు ఓటు వేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో వచ్చి మాయమాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీ నాయకులను నమ్మొద్దని సూచించారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే 3 గంటల కరెంట్, రైతు బంధు, పింఛన్లు బంద్ చేస్తారని కార్యకర్తలు ప్రచారం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందాయన్నారు. పని చేసే ప్రభుత్వాలకు ప్రజలు అండగా ఉండాలని కోరారు. మరిన్ని సంక్షేమ పథకాలు అందాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సుధాబాల్‌రెడ్డి, బాలయ్య, వెంకట్‌రెడ్డి, ఆచారి, శేఖర్, భాస్కర్, శ్రీనివాసులు, మల్లయ్య, కరుణాకర్‌రెడ్డి, భీమయ్య, ప్రదీప్‌రెడ్డి, వెంకటయ్య, రామకృష్ణ ఉన్నారు.

### నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, నవంబర్ 25 : బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని యన్మన్‌గండ్ల, నవాబ్‌పేట, దేపల్లి, లోకిరేవు, బట్టోనిపల్లితండా, రుద్రారం, పుట్టోనిపల్లితండా తదితర గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యేకు మద్దతుగా ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు గోపాల్ గౌడ్, లత, లలితమ్మ, సత్యం, యూత్‌వింగ్ మండలాధ్యక్షుడు శ్రీను, నాయకులు లక్ష్మయ్య, హన్మంతు, రఘువీర్, రాములు, ఫక్రుద్దీన్, బాలయ్య, ఆశన్న, మన్యా నాయక్, హన్మంతునాయక్, రఘు, ఫాజిల్, రఘుగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్, కోట్ల రాజేశ్, మణికంఠ ఉన్నారు.



హన్వాడ : ర్యాలీ నిర్వహిస్తున్న మంత్రి అల్లుడు శరత్‌చంద్రగౌడ్

### బాలానగర్‌లో..

బాలానగర్, నవంబర్ 25 : మండల కేంద్రం లోని పెద్దాయపల్లి, నందారం, మోతిఘణపూర్, ఉడిత్యాల గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డి తరపున బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ శంకర్, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, నాయకులు హరికిషన్, శ్రీధర్ గౌడ్, ఉమాకాంత్, దశరథ్, శ్రీకాంత్, శ్రీను, యాదిరెడ్డి, శశికాంత్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, లింగం, రాజుగౌడ్, రాజు, నరేందర్ పాల్గొన్నారు.



నవాబ్‌పేట : దేపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు



బాలానగర్ : నందారంలో



రాజాపూర్ : నర్సంపల్లి తండాలో..

### రాజాపూర్‌లో..

రాజాపూర్, నవంబర్ 25 : కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మనకు మళ్లీ పాత రోజులు వస్తాయని ఎంపీపీ సుశీల, జెడ్పీటీసీ మోహన్‌నాయక్ అన్నారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి మద్దతుగా శనివారం మండలంలోని ఆయా గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీశైలంయాదవ్, యూత్‌వింగ్ మండలాధ్యక్షుడు వెంకటేశ్, నర్సింహనాయక్, విజయ్‌రాథోడ్, ముస్తఫా, మహిపాల్‌రెడ్డి, శేఖర్, వెంకట్రామ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శంకర్ నాయక్ ఉన్నారు.

### అభివృద్ధిని చూసి శ్రీనన్నను గెలిపించండి

హన్వాడ, నవంబర్ 25 : పదేండ్లలో గ్రామంలో చేసిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను గెలిపించాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అల్లుడు డాక్టర్ శరత్ చంద్రగౌడ్ అన్నారు. శనివారం మండలంలోని మునిమోక్షం గ్రామంలో కారు గుర్తు కు ఓటు వేసి మంత్రిని గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ రాములమ్మ, ఎంపీటీసీ భాగ్యమ్మ, మాజీ సర్పంచ్ చెన్నయ్య, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు హరిచందర్, నాయకులు రాములు, పాల్గొన్నారు.

### మహబూబ్‌నగర్‌లో..

మహబూబ్‌నగర్ టౌన్ నవంబర్ 25 : జిల్లా కేంద్రంలోని ఆయా వార్డులో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతున్నది. శనివారం 48వ వార్డులో మాజీ కౌన్సిలర్ రాశాద్‌ఖాన్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ప్రభాకర్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. మహబూబ్‌నగర్‌ను మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని ఇంటింటికీ తిరిగి వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఆయా వార్డుల్లో కౌన్సిలర్లు పటేల్‌ప్రవీణ్, కట్టార కిషన్‌రెడ్డి, అనంతారెడ్డి, నీరజ, విఠల్‌రెడ్డి, వనజ, నరేందర్, యాదమ్మ, పుష్పావతి, కిశోర్, రష్మిత, శ్రీనివాసులు, షేక్‌ఉమర్, మునీర్, నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు.



మిడ్జిల్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు



మహబూబ్‌నగర్‌టౌన్ : 48వ వార్డులో ప్రచారం చేస్తున్న నాయకులు



23వ వార్డులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కూతురు స్ఫూర్తి

## తెలంగాణ భవితకు భరోసా

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కూతురు స్ఫూర్తి

జడ్చర్ల టౌన్, నవంబర్ 25 : తెలంగాణ భవితకు భరోసా సీఎం కేసీఆరే అని అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి కూతురు స్ఫూర్తి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జడ్చర్ల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి మద్దతుగా ఎమ్మెల్యే కూతురు స్ఫూర్తి శనివారం జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 13వ, 23వ వార్డులో ఇంటింటి ప్రచారం చేశారు. మొదటగా బంగారు మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆమె ఇంటింటి ప్రచారం చేశారు. ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లు, 24 గంటల కరెంటు ఇస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. జడ్చర్లను అన్ని విధాల అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని మరో సారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కారు గుర్తుకు ఓటు వేసి జడ్చర్ల అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉమాశంకర్ గౌడ్, నందకిశోర్, నాయకులు జయప్రద, లక్ష్మీశంకర్‌నాయక్, రేణుక, హఫీజ్, జావీద్, రవిగౌడ్, నరేశ్, అనసూయ, సుభాశ్, పాల్గొన్నారు.

## అభివృద్ధిని కొనసాగిద్దాం..



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పాలమూరు, నవంబర్ 25 : మహబూబ్‌నగర్ రూరల్ మండలం కోడూర్, కోటకదిర, మాచన్‌పల్లి, జమిస్తాపూర్, ఓబులాయపల్లి ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు మద్దతుగా గ్రామాల్లో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని, సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా డైరెక్టర్ మల్లు నర్సింహారెడ్డి, మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, జెడ్పీటీసీ వెంకటేశ్వరమ్మ, రవీందర్‌రెడ్డి, ముడా డైరెక్టర్ ఆంజనేయులు, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, సర్పంచులు మంగమ్మ, రాంచంద్రయ్య, మల్లికార్జున్ రెడ్డి, మల్లురమ్య, చంద్రకళ, నాయకులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరికీ చట్టాలపై అవగాహన ఉండాలి

జడ్చర్ల టౌన్, నవంబర్ 25 : సమాజంలో ప్రతిఒక్కరూ చట్టాలపై అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఉందని జడ్చర్ల కోర్టు జడ్జి టి.లక్ష్మి అన్నారు. న్యాయసేవా దినోత్సవం సందర్భంగా శనివారం జడ్చర్ల కోర్టులో న్యాయసేవా ధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె హాజరై మాట్లాడారు. చట్టాలపై అవగాహన కల్పించుకుంటే ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కరించుకోవచ్చున్నారు. కక్షిదారులు చిన్న చిన్న తగాదాలకు పోలీస్‌స్టేషన్లు, కోర్టు చుట్టూ తిరిగి కాలం, డబ్బు వృథా చేసుకోవద్దన్నారు. రాజీ కుదిరే కేసులను లోక్‌అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విశ్వేశ్వర్, న్యాయవాదులు, కోర్టు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జడ్చర్ల కోర్టు జడ్జి లక్ష్మి

## దరఖాస్తుల స్వీకరణ

జడ్చర్ల టౌన్, నవంబర్ 25 : జడ్చర్లలోని డాక్టర్ బీ.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఎమ్మెస్సీ బాటనీ కోర్సులో అడ్మిషన్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పియ చిన్నమ్మ తెలిపారు. ఎంట్రెన్స్ పరీక్ష రాసిన అభ్యర్థులు ర్యాంక్ కార్డుతో దరఖాస్తు చేసుకోవాలని, అలాగే ఎంట్రెన్స్ పరీక్ష రాయని అభ్యర్థులు డిగ్రీలో బాటనీ సబ్జెక్టుతో 50శాతం మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులు సీపీసెట్23 నిబంధనల మేరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు మూడు సెట్ల అర్హత పత్రాలతో ఈనెల 27వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలే..

రాజాపూర్, నవంబర్ 25 : కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పే మోసపు మాటలు నమ్మి ఓటేస్తే మనకు కష్టాలే వస్తాయని మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈద్గాన్‌పల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే వచ్చేవి కష్టాలేనన్నారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి ఓట్లేయాలని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ ఇంటింటికి సంక్షేమా ఫలాలు అందించారని తెలిపారు. ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందలాంటే కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా మరో సారిలక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు యువకులు అభిమన్యురెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ మోహన్‌నాయక్, వైస్‌ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు బచ్చిరెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహులు, ఎంపీటీసీ అభిమన్యురెడ్డి, యూత్‌వింగ్ మండలాధ్యక్షుడు వెంకటేశ్, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్, కృష్ణయ్య, రాఘవేందర్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.